# 7

# క్రీస్తు శ్రమలలో పాలివారమగుట: మిమ్మును మీరు నమ్మదగిన సృష్టికర్తకు అప్పగించుకొనుడి (మొదటి భాగము)

## (4:12-19)

ఇదే పత్రికలో ఇంతకు మునుపు రెండు పర్యాయాలు, పేతురు తన పాఠకుల శ్రమల గూర్చి అతి స్పష్టంగా వివరించాడు (1:6-9; 3:13-17). 1:6-9లో గల భాషనుబట్టి ఈ వాక్యభాగం, 4:12లో వలె, "అగ్ని చేత" పరీక్షింపబడుట గూర్చి చెప్పుచున్నట్లు అర్థమవుతుంది. ఇంకా, తరువాతి మాటలు, అవి విదితంగాను అత్యవసరమైనవిగాను ఉన్నవి గనుక, శ్రమలకు సంబంధించిన ప్రధానాంశమును ఒక క్రొత్త స్థాయికి తీసికొని వెళ్తున్నాయనే భావమును తప్పనిసరిగా కలుగజేస్తాయి.

### క్రీస్తు శ్రమలలో పాలుపంచుకొనుట (4:12-16)

**12ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి
మహాశ్రమనుగూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. 13క్రీస్తు
మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు
శ్రమలలో మీరు పాలివారై యున్నంతగా సంతోషించుడి. 14క్రీస్తు నామము నిమిత్తము
మీరు నిందపాలైనయెడల మహిమాస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద
నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు. 15మీలో ఎవడును నరహంతకుడుగా గాని,
దొంగగా గాని, దుర్మార్గుడుగా గాని, పరులజోలికి పోవువాడుగా గాని బాధ అనుభవింప
తగదు. 16ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడక, ఆ
పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను.**

**వచనము 12.** శ్రమల తీవ్రత గూర్చి ఈ మాటల్లో గల ధ్వనింపు 1:6-9లో ఉన్న దానికి ఎక్కువ భిన్నంగా లేదు.[1] అలా భావించినప్పుడు, 4:12-16లోని మాటలు 3:13, 14 నుంచి మొదలై అంతకంతకు హెచ్చుగుచుండిన తీవ్రతను ప్రతిధ్వనిస్తున్నాయనేది స్పష్టమవుతుంది. 3:13, 14లో, వారికి శ్రమలు ఎదురైనట్లయితే వారు ఆశ్చర్యపడవలెనని పేతురు తన పాఠకులకు చెప్పాడు. "మీరు మంచి విషయములో ఆసక్తిగలవారైతే, మీకు హానిచేయువాడెవడు?" అని అడుగుతున్నాడు. దీనికి జవాబు, "సహజంగానే, లేదు, ఎవరూ లేరు!" అని వస్తుంది. 3:13, 14లో, నీతి నిమిత్తము శ్రమలు కలుగుట సాధ్యమే అని అపొస్తలుడు బాహాటంగా తెలియజెప్పుచూ, ఇలా సంభవించునని అరుదుగా

ఎదురుచూడబడుతుందని స్పష్టం చేస్తున్నాడు. 4:12లో, **మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహా శ్రమను గూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి** అంటూ అపొస్తలుడు ఇదే పాఠకులకు చెప్పుచున్నాడు. ఉద్ఘాటింపులో అగుపిస్తున్న మార్పును మనమెలా అర్థం చేసుకోవాలి? 3:13, 14 మరియు 4:12–16 మధ్య గల ఉద్రిక్తత అది మొదట అగుపించినంత గొప్పదేమీ కాదని 3:13 మొదలుకొని 4:16 వరకు గల పేతురు ఆలోచనల ధారను అనుసరించు మంచి విశ్వాసముతో కూడిన ప్రయాసం చూపిస్తుంది.

3:9లో, వారు దైవభక్తిగల, ఎన్నడును "కీడుకు ప్రతికీడు చేయకుండా" జీవించవలెనని పేతురు తన పాఠకులను విన్నవించుకున్నాడు. తన పాఠకుల ప్రతిస్పందన ఏమైయుంటుందో పేతురు అర్థం చేసుకున్నాడు. దైవభక్తిగల జీవితానికి ప్రతిఫలంగా వారు అన్యమతారాధికుల సమాజం నుంచి దుఃఖమునే అనుభవించారు. కొన్ని పర్యాయాలు ఇలా జరుగవచ్చునని అపొస్తలుడు ఆమోదించాడు, కాని సామాన్యంగా ఇలా ఎదురుచూడబడలేదు. సామాన్యంగానైతే, అన్యమతారాధికులైన పొరుగువారు దయ, వ్యక్తిగత నిజాయితీ, మరియు ఆత్మనిగ్రహమును గౌరవిస్తారు. ఇంకా, వారు నడుచుకొనవలెనని క్రైస్తవులు ఎంపికచేసుకొను దైవభక్తిగల మార్గమును అన్యమతారాధికులు అడ్డగించవచ్చు. క్రైస్తవులు వారి పొరుగువారితో కూడ వారి పాత, క్రైస్తవేతర జీవితములకు గుర్తింపుగా నుండిన అపరిమితమైన దుర్వ్యాపారమునందు తమతో కూడ పరుగెత్తకపోయినందుకు, కొందరు వారిని ఏవగించుకుంటారు (4:4). తన పాఠకులు ఆలింగనము చేసుకున్న పరిశుద్ధ జీవితములు అన్యమతారాధికుల అపరిమితమైన దుర్వ్యాపారముల విషయంలో వారిపై దోషారోపణ అవుతుందని పేతురు గ్రహించాడు. దీని ఫలితమేమనగా, ఒక ప్రక్క కొందరు వారిని ద్వేషిస్తుండగా, మరొక ప్రక్క కొందరు వారిని దూషిస్తుంటారు.

నైతికంగా యథార్థమైన జీవితములను ఆలింగనము చేసుకొనుటను మించినదేమియు క్రైస్తవులు చేయకపోయినప్పటికిని, వారు శ్రమలు ఎదుర్కొనుటకు ఆస్కారమగు హేతువును పేతురు కంటె యింకా ఎక్కువ విదితంగా యోహాను వివరించాడు. కయీను గూర్చి యోహాను ఇలా చెప్పుచున్నాడు, "వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు, తన సహోదరుని క్రియలు నీతిగలవియునై యుండెను గనుకనేగదా? సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించిన యెడల, ఆశ్చర్యపడకుడి" (1 యోహాను 3:12, 13). ఇదంతయు నిజమై యుండగా, స్వయంజాలి కలిగియుండుటకు లేదా ప్రభువు వారిని పిలిచిన నైతిక సూత్రముల విషయంలో రాజీపడటానికి పాల్పడునట్లు క్రైస్తవులు శోధింపబడవచ్చు. అయితే పేతురు ఈ రెండింటినీ అనుమతించడం లేదు. అందుచేతనే ఆయన 1 పేతురు 3:13, 14లో రాసిన విధంగా తన మనస్సులోని మాటను వెల్లడించాడు.

మామూలుగానైతే, గౌరవనీయమైన జీవితములు జీవించుటనుబట్టి క్రైస్తవులు శ్రమలనుభవించరు. క్రైస్తవ ప్రవర్తన లోకముపై దోషారోపణయై యుండినప్పటికిని, అది నిజమే అయియుండింది. 3:13, 14లో పేర్కొనబడిన ఊహాత్మకమైన పరిస్థితికి తారతమ్యంగా, తమ పాఠకులు ఎదుర్కొనుచుండిన అసలైన విషయాన్ని అపొస్తలుడు 4:12లో ప్రతిఘటించాడు. ఈ విభాగమును అపొస్తలుడు 2:11లో చేసినట్టుగానే (*agapētos* నుంచి వచ్చిన) **ప్రియులారా** అను అనురాగపూరితమయిన పదముతో మొదలుపెట్టాడు. కొన్ని

సందర్భాలలో సరైనది చేయుటనుబట్టి క్రైస్తవులు శ్రమలనుభవిస్తారని చెప్పడానికి ఆయన సమ్మతించడు, కాని ఇది వారి విశ్వాసమునకు సవాలు విసరదు. "అపరిమితమైన దుర్వ్యాపారమునందు తమతో కూడ వారు పరుగెత్తకపోయినందునకు" వారి పొరుగువారు ఆశ్చర్యపడుట గూర్చి ఎరిగియుండినందున (4:4), "వారికి కలుగు అగ్నివంటి మహా శ్రమను గూర్చి" వారు ఆశ్చర్యపడకూడదు.

తన పాఠకులు ఎదుర్కొనుచుండిన శ్రమల గూర్చిన పేతురు వర్ణనకును, రెండవ శతాబ్దమునాటి తొలి రోజుల్లోని ప్లిని అనే ఒక రోమా అధికారి యొక్క దస్తావేజునకును మధ్య ఆసక్తికరమైన పోలికలున్నవి. ఇతనిని తన బంధువైన ప్లిని ది ఎల్డర్ (పెద్ద ప్లిని), సమకాలీన భూగోళశాస్త్రజ్ఞుని నుంచి స్పష్టంగా గుర్తుపట్టడానికిగాను ఇతడు సర్వసాధారణంగా ప్లిని ది యంగ్ (చిన్న ప్లిని) అని పిలువబడ్డాడు. రోమా ప్రభుత్వ భూభాగంలోని ప్రాంతం బితునియలోని నగరాల్లో ఆర్ధిక మరియు దేశీయ వ్యవహారాలను చక్కదిద్దుటకై చిన్న ప్లిని చక్రవర్తియైన ట్రాజాన్ చేత అచ్చటికి పంపబడ్డాడు. బితునియ గవర్నరుగా తన విధులు నిర్వహించుచుండిన సమయంలో, అతడు ఎదుర్కొనుచుండిన సవాళ్లను వర్ణిస్తూ, సలహా సహాయం కోరుతూ ట్రాజాన్‌కు ప్లిని అనేక ఉత్తరాలు రాసాడు. ఇలాంటి ఉత్తరములలోని ఒకదానిలో, 'క్రైస్తవ ముప్పు'గా ఎంచినదానిని అతడు వర్ణించాడు.[2]

అన్యమతారాధికులు పూజలు చేసికొనుచుండిన గుడులు అశ్రద్ధచేయబడుచు, ఆశింపబడినట్లు తరచుగా అవి ఉపయోగించుకొనబడని పరిస్థితిని ప్లిని గమనించాడు. అన్యమతారాధికులలో అనేకులు క్రీస్తునంగీకరించుట వలన పుణ్యక్షేత్రాలను సందర్శించేవారులేక అవి విలవిలలాడుతు, పునరుద్ధరింపబడజాలనంతగా శిథిలమైపోయాయి. గనుక క్రైస్తవుల సమావేశములను అతడు నిషేధించాడని గవర్నర్ ట్రాజాన్‌కు తెలియజేసాడు. ఈ విషయంలో అతనికి అవసరమైనంత ప్రోత్సాహం లభించుటనుబట్టి దేవతల గుడులను హాజరగుచుండినవారి సంఖ్య మరొకసారి పెరిగిపోయింది. ఏదియేమైనా, క్రైస్తవులు ఫలానా విషయంలో లేదా పలానా విధంగా నేరం చేస్తున్నారని నేరారోపణ చేయడానికి క్రైస్తవుల ప్రవర్తనలో ఏ విషయాన్నైన అతడు నిర్దిష్టంగా కనుగొనలేకపోయాడు గనుక అతడు చక్రవర్తి సలహాను అతిగా కోరాడు. క్రీస్తు నామమును ధరించడమే చాలిన నేరమయ్యిందా? ఒకడు క్రైస్తవుడైనందుకు నిందింపబడినట్లయితే, అతడు తనకు తానే సమర్థింపబడదగు ప్రతివాదమును తెలియజెప్పుకొనవలెనని అతడు వారిని అడుగుచుండెనని చెప్పాడు. ఇలాంటి సమయంలో, ఒకడు 'నేను క్రైస్తవుడను కానని' చెప్పినట్లయితే, లేదా 'గతంలో క్రైస్తవుడనే కాని ఇప్పుడు కానని' చెప్పినట్లయితే, వాడు కైసరుకు గౌరవ ప్రణామం చేసిన మీదట ప్లిని వానిని విడుదల చేయుచుండెను. 'నేను క్రైస్తవుడనని' ఒప్పుకున్నట్లయితే, ప్లిని తానడుగదలచిన ప్రశ్నను ముమ్మారు అడుగుచుండెను. అయినను నేరారోపణ చేయబడినవాడు 'క్రైస్తవుడను కానని' చెప్పనట్లయితే, ప్లిని వానిని ఉరితీయించేవాడు.

ప్లిని వ్రాసిన ఉత్తరంపై, పేతురు తన పత్రిక వ్రాసిన ఏబది సంవత్సరముల తరువాతి తేది ఉండింది. అంతమాత్రమేగాక, ఈ పత్రిక పేతురు యొక్క తొలి పాఠకులు జీవించుచుండిన అదే ప్రదేశములలోని ఒక చోట నుంచి వ్రాయబడింది. ఈ గవర్నర్ రాసిన ఉత్తరం అనేక ప్రశ్నలను లేవదీస్తుంది. ప్లిని చేపట్టినటువంటి చర్యలను చేపట్టినవారు రోమా ప్రభుత్వమునకు సంబంధించిన ఇతర గవర్నర్లు గాని లేదా, స్థానిక

పట్టణ అధికారులు గాని ఉండిరా? ఏ విషయంలో లేక, ఏ సందర్భంలో క్రైస్తవ్యము చెప్పుకోదగినంత ముప్పైయుండిందని ప్రభుత్వ పాలనాధికారుల చేత పరిగణింపబడింది? ప్లిని వర్ణించుచుండినంత తీవ్రంగా అధికారపూర్వకమైన హింసలుండిన ఒక పరిస్థితి గూర్చి పేతురు పేర్కొన్నాడనేది సంభావ్యముకాని విషయం, గనుక గవర్నరు రాసిన ఉత్తరం, అన్యమతారాధికుల సమాజం క్రైస్తవ్యమును దృష్టించిన విధానాల గూర్చి మనకు ఆసక్తికరమైన పరిజ్ఞానమును అందజేయుచున్నది. వ్యవస్థాపింపబడిన మతములకు క్రైస్తవులు పరదేశులు, విచ్ఛేదకమైనవారు, మరియు ఒక బెదిరింపై యుండిరి. వారి విధానాలు తప్పించుకొనుచున్నట్టు మరియు మనస్సాయాసం కలిగించుచున్నట్టు ఉండినవి. ఈ క్రొత్త మతం, లేదా అన్యమతారాధికుల అధికారులు దృష్టించినట్లు, మూఢనమ్మకం, వారికి సరిపడునదై యుండలేదు.

పేతురు పాఠకులు ఎదుర్కొనుచుండిన “అగ్నివంటి మహాశ్రమలు” అనేక విషయాలనుబట్టి కలిగియుండవచ్చునని ప్లిని ఉత్తరం సూచిస్తుంది. ఒక ప్రక్క, సంఘమను గూర్చి సరిగా తెలియని స్థానిక ప్రజలు ప్రదర్శించిన అనధికారి అసహనం మరియు వ్రేలెత్తి చూపించడం ఈ కారణాల్లో కలిసియుండవచ్చు. మరొక ప్రక్క, కొంత మేరకు అధికార మూలముల నుంచి ఎదురైన దమన నీతి కలిసియుండవచ్చు. ఇలా చెప్పుకొనినను, క్రైస్తవుల యెడల అధికారపూర్వకమైన రోమా ప్రభుత్వ రాజనీతి ఉండుట, కనీసం ఇంతటి తొలి తేది నాడు ఉండుట, సంభావ్యము కాదు. అతడు అనుమానపడుచుండిన క్రైస్తవులు కైసరు ప్రతిమ యెదుట బలుల నర్పించవలసినదని ప్లిని చెప్పినప్పుడు, ఆయన అదివరకటి నిర్ణయమును అనుసరించుచుండి యుండవచ్చు, కాని ఈ అభ్యాసాన్ని అతడే ఆరంభించాడని చెప్పుకోడానికి కూడ అవకాశములు మెండుగా కలవు.

1:6–9లో పేతురు తన పాఠకుల శ్రమలను ప్రస్తావించినప్పుడు, “వారి విశ్వాసము పరీక్షకు నిలిచియున్నదని” రుజువుపర్చడానికి వారు కష్టాలు అనభవించారని ఆయన చెప్పుతున్నాడు. ఇచ్చుటి అవగాహన కూడా అదే. వారెదుర్కొనుచుండిన “అగ్నివంటి మహాశ్రమ” వారిని **శోధించుటకు** కలుగుతుందని అపొస్తలుడు తన పాఠకులకు అభయమిస్తున్నాడు. ఇది దేవుడు వారి మీదికి ఏదో ఒక శ్రమను అర్థాంతరంగా పంపిన పరిస్థితి కాదు. విశేషంగా, క్రైస్తవులు ఇదివరకటి కంటె ఎక్కువగా తమ విశ్వాసంలో సుస్థిరులగుట, వారు ఎన్నుకున్న జీవిత విధానానికి యింకా ఎక్కువగా నిబద్ధతగలవారై యుండుట, దాని ఫలితమై యుండవలెనను ఉద్దేశంతో విశ్వాసులు ఈ పరీక్షలకు లోనగునట్లు దేవుడు అనుమతించాడు. ఈ విధంగా అది వారిని “శోధించుటకు” ఉద్దేశింపబడింది. వారు ఈ పరీక్షలకు నిలిచినవారై వాటి గుండా మెచ్చుకొనదగినవారుగా వెలుపలకు వచ్చారు. పేతురు పాఠకులు ఎదుర్కొనుచుండిన పరీక్షల విషయాన్ని, వారు రెండు కారణాలనుబట్టి, వారికి ఏదో వింత సంభవించినట్లు ఎంచకూడదు. (1) అన్యమతారాధికుల దుస్సాహసమైన జీవిత విధానాన్నిబట్టి క్రైస్తవుల మంచితనం వారిపై నేరారోపణచేయును. (2) వారి విశ్వాసము పరీక్షింపబడినదై, మరి ఎక్కువ బలపడవలెనను ఉద్దేశంతో దేవుడు ఈ పరీక్షలను అనుమతించాడు.

**వచనము 13.** క్రైస్తవుని విషయంలోనైతే, యేసు జీవించిన జీవిత విధానాన్ని హత్తుకొనడంతో పాటు వాని జీవితంలో శ్రమలు సహితం సహచరింపవలెనని

ఆశింపబచుతుంది. "... జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులని" యేసు చెప్పాడు (మత్తయి 5:11). "ఇప్పుడు మీ కొరకు నేను అనుభవించుచున్న శ్రమలయందు సంతోషించుదును, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడినపాట్లలో కొదువైన వాటియందు నా వంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నానని" పౌలు చెప్పుచున్నాడు (కొలొస్సయులకు 1:24). కాపరత్వ పత్రికల్లో పౌలు ఉన్నది ఉన్నట్టుగా చెప్పుచున్నాడు: "క్రీస్తునందు సద్భక్తితో బ్రతుకనుద్దేశించువారందరు హింసపొందుదురు" (2 తిమోతి 3:12). దేవునికి ప్రీతికరమగు జీవితం జీవించడానికి యేసు ఎంపికచేసుకున్నందునుబట్టి ఆయన భక్తిహీనుల చేతుల్లో శ్రమలపాలైనట్లయితే, అదే రీతిగా ఆయన అనుచరులు సహితం శ్రమలపాలవడంలో ఆశ్చర్యమేమియు లేదు. "దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాడని నేను మీతో చెప్పిన మాట జ్ఞాపకముచేసికొనుడి. లోకులు నన్ను హింసించిన యెడల మిమ్మును కూడ హింసింతురు" (యోహాను 15:20). శ్రమ అనేది సంతోషాన్ని సాంద్రతరం చేస్తుందని, పేతురు సాధికారంతో చెప్పుచున్నాడు; అది ఎన్నడును తగ్గదు. **క్రీస్తు శ్రమలలో మీరు పాలివారైయున్నంతగా, సంతోషించుడని** పేతురు రాస్తున్నాడంటే అందులో ఆశ్చర్యం లేదు.

1:7లో, క్రీస్తు నామమందు వారనుభవించుచుండిన శ్రమలు వారు క్రీస్తుతో కూడా పాలివారైయున్నారనడానికి హామీయై యున్నదని పేతురు తన పాఠకులకు గుర్తుచేస్తున్నాడు. ఆయనతో కూడ శ్రమనొందుట, **క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు**, వారు **మహానందముతో సంతోషింతురనే** దానికి హామీయై యుండింది. "సంతోషింతురు" అను పదాన్ని అపొస్తలుడు రెండు పర్యాయాలు ప్రయోగించాడు. "క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము" ఇప్పుడు "మీరు సంచోషించుడి" అని అంటున్నాడు. ఏది ఏమైనా, ఈ యుగంలో విశ్వాసి అనుభవిస్తున్న ఆనందం, ప్రభువు ప్రత్యక్షమగునప్పుడు కలుగు ఆనందంతో పోల్చినట్లయితే అది యెన్నతగినదికానిదై యుంటుంది. పేతురు క్రియాపదములను ఒకదాని మీద మరొకదానిని పేర్చినట్టుగా ఉంచుతున్నాడు. ప్రభువు తిరిగి వచ్చినప్పుడు, ఆ సంతోషం మహా ఆనందమై యుంటుంది – **జయము వలన ఉప్పొంగు సంతోషమై** యుంటుంది. ఇచ్చట మాత్రమే కాదు, కాని మత్తయి 5:12లోను మరియు ప్రకటన 19:6, 7లోను, "సంతోషించి ఆనందించుడి" (*chairō*) మరియు "సంతోషపడి ఉత్సహించుదము" (*agalliaō*) అను పదములు ఒకటి తరువాత మరొకటి వాడబడి యున్నవి. "ఆనందంతో ఉప్పొంగు" అను మాట "ఆహ్లాదించుడి" లేక "గొప్పగా ఆనందించుడి" అని కూడ అనువదింపబడుతుంది.

తన పాఠకులు అనుభవించాలని పేతురు ఆశించుచుండిన భావోద్రేకాలలో సంతోషం అనేది ఒక్కటే కాదు. అందులో విజయం కూడ ఉండింది. యేసు శ్రమలను జయించినట్టుగా, విశ్వాసి కూడ శ్రమలను జయిస్తాడు. మహా ఆనందమనేది ప్రభువు సిలువవేయబడినప్పటి అన్యాక్రాంతము చేయబడజాలని విజయము యొక్క ఫలితమై యున్నది. వర్తమానకాల యుగంలో మహిమ యొక్క పూర్వానుభవం పొందబడుతుంది, అయితే అది శ్రమలో అనుభవింపబడు ఆనందమై యున్నది. ఇదివరకే క్రైస్తవుడు పాపము మరియు మరణముపై క్రీస్తు సాధించిన విజయానందములో ఆయనతో కూడ పాలివాడై యున్నాడు. ఇంతవరకు అనుభవింపబడని మహదానందం యింకా వున్నది. విశ్వాసులు, "ఆయన మహిమ

బయలుపరచబడుతుంది” మరియు వారి మహదానందం సంపూర్ణమౌతుందను నిరీక్షణతో జీవిస్తున్నారు. “క్రీస్తుతో కూడ మహిమపొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులమని” పౌల రాసినప్పుడు, ఆయన ఆలోచనలు పేతురు ఆలోచనలకు ఎంతో దూరంలో లేవు (రోమీయులకు 8:17).

**వచనము 14.** శ్రమ అనేది దానంతట అదే ఒక సద్గుణమై యున్నదని కొన్ని క్రైస్తవ సాంప్రదాయాలు బోధించాయి. శ్రమ మూలాన లేదా దాని కోసమనే ఒకడు తన ఆనందానుభూతులకు ‘లేదని’ చెప్పడం వలన పరిశుద్ధత ఏదో ఒక విధంగా పెరిగిపోతుందని చెప్పుకోడానికి పేతురు ఎటువంటి సూచనను ఇవ్వడం లేదు. ఒకడు క్రీస్తును తెలిసికొని, తత్ఫలితంగా గౌరవనీయమైన మరియు యథార్థమైన జీవితం జీవించినప్పుడు, **క్రీస్తు నామము నిమిత్తము అతడు నిందపాలైన యెడల** అతడు ఆనందించవచ్చు. ఈ లోక మర్యాదను అనుసరించువారు క్రైస్తవుల గూర్చి చెడుగా చెప్పుకొన్నప్పుడు, మంచితనముతో ప్రవర్తించువారికి తగని నేరములను వారికి ఆరోపిస్తూ, అసత్య ఆరోపణలతో వారి పేరుప్రతిష్ఠలకు భంగం కలిగించినప్పుడు, వారు ప్రభువును దూషించినట్లే క్రైస్తవులను కూడ దూషించినప్పుడు, ఇటువంటి విషయాలను మరియు పరిస్థితులను క్రైస్తవులు సహిస్తూ భరించినప్పుడు, అదే గొప్ప ధన్యత.

“క్రీస్తు నామము నిమిత్తము” అనే పదజాలము ఆసక్తికరమైనదై యున్నది. ప్రాచీన కాలం నాటి ప్రజలకు, పేరు, పరిచయమున్నవారికి సానుకూలంగా తగిలించబడు చిరునామా వ్రాయబడిన చీటీ ముక్క కంటె ఎంతో గొప్ప విషయమై యుండింది. మరొకరి పేరట ఏంచేసినా, అట్టి లావాదేవీల్లోకి ఆ వ్యక్తిని చేర్చినట్లే అవుతుంది. మరొకరి పేరు పలుకుతూ శపించడమంటే, ఆమంత్రణము చేయబడిన శాపం నెరవేరడానికి అధికారంతో కూడిన శక్తిని విడుదల చేయడమేనని, వారు నమ్మారు. పేర్లు, ఒక ప్రతిరూపమును ఆమంత్రణము చేయడాన్ని మించిన పనులు చేసాయి; పేరు, ఏదో ఒక మార్మికమైన రీతిలో ఒకని సొంత వ్యక్తిత్వానికి పొడిగింపై యుండింది. ప్రాపంచిక దృష్టికోణాన్ని అనుసరించు ఆలోచనల ప్రకారం, “క్రీస్తు నామము నిమిత్తము నిందపాలగుట” క్రీస్తు నిమిత్తమే నిందపాలగుటతో సమానమై యుండింది.

యాకోబు, పేతురు వలెనే, “మీకు పెట్టబడిన శ్రేష్ఠమైన నామమును దూషించువారు వీరే గదా?” అని ధనవంతులకు సంబంధించిన విషయం గూర్చి అడుగుతూ, (యాకోబు 2:7) పేరులో గల ప్రాముఖ్యతను సోదాహరణంగా చిత్రీకరించాడు. వారు ఒక పేరుకు అనుబంధించిన ప్రాముఖ్యత విషయంలో బైబిలు గ్రంథకర్తలు ఒక్కరే కాదు. వారు చేసిన నేరములనుబట్టి క్రైస్తవులపై నేరారోపణ చేయడమా, లేదా క్రీస్తు నామమును ధరించడమే నేరారోపణ చేయడానికి సరిపోతుందేమో తెలిసికొనవలెనని చిన్న ప్లిని ఆశించాడు (4:12పై గల వ్యాఖ్యానము చూడుము). తన పాఠకులు కేవలము క్రీస్తు నామమును ధరించుటనుబట్టియే వారికి పరిచస్థులైయుండిన అన్యమతారాధికులు మనస్సాయాసపడ్డారని పేతురు తన భావాన్ని వ్యక్తంచేస్తున్నాడు. “సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు సిద్ధముగా ఉన్నవానికి వారుత్తరవాదులై యున్నారని” ఇటువంటి వారి గూర్చి పేతురు ఇంతకు మునుపు చెప్పాడు (4:5). భక్తిగల విశ్వాసులు, “క్రీస్తు నామమును” ధరించినందుకే నిందపాలైనప్పుడు, అది కూడా ఆశీర్వాదకరమే.

4:14లోని చివరి భాగం కొంచెం అసంబద్ధమైన గ్రీకు పదజాలముగా అగుపిస్తుంది, అయితే ఆంగ్ల అనువాదములు చదువరికి దీనిని సులభతరం చేసాయి. అక్షరార్థంగా చూచినట్లయితే అది, "దేవుని **ఆత్మ** మీ మీద నిలుచుచున్నాడు గనుక ..." అని చెప్పుచున్నది. ఆంగ్లములో గల "the" (*to*) అనే పదము, అకర్మకమైన ఏకవచన ఉపపదమై యున్నది. "మహిమ మరియు దేవుని **ఆత్మ**" అనేది దాని భావమై యుంటుంది. NASB, ఇతర అనువాదములతో పాటు, పునరుక్తమగుచున్న ఉపపదమును పక్కనబెట్టి, దానిని **మహిమాస్వరూపి మరియు దేవుని ఆత్మ మీ మీద నిలుచుచున్నాడని** అనువదించడం ద్వారా వ్యాకరణ సంబంధమైన సమస్యను పరిష్కరిస్తుంది. అదనపు ఉపపదం ఆదికాల శాస్త్రి చేత ఏమరుపాటుతో చేర్చబడియుండవచ్చు. అనేక అనువాదముల అభిప్రాయం కూడ ఇదే, కాని చేతి రాత ప్రతుల నిదర్శనం రెండు ఉపపదముల ఉనికి విషయంలో తలమునకలగునంతగా తోడ్పడుతుంది.

ఈ మాటలు, "మహిమాస్వరూపి మరియు దేవుని ఆత్మ మీ మీద నిలుచుచున్నాడు" గా అనువదింపబడవలెనని ఎడ్వర్డ్ గోర్డన్ సెల్విన్ వాదిస్తున్నాడు.[3] ఈ పదప్రయోగం కోసం పేతురు యూదుల భక్తిని ఆసరగా తీసుకున్నాడు. పేతురు కాలమునకు మునుపటి యూదా మత బోధకులు అసాధారణమైన పరిశుద్ధతకు సంబంధించిన విషయాల్లో దేవుని సన్నిధి ఉనికి గుర్తింపుగా పేరుపెట్టడానికి *Shekinah* అను పదమును కొత్తగా కల్పించారు. ధర్మశాస్త్రమునకు సంబంధించిన రెండు రాతి పలకలను చేతపట్టుకొని యుండిన మోషే సీనాయి పర్వతము మీది నుంచి ఇశ్రాయేలీయులుండిన గుడారములకు తిరిగి వచ్చినప్పుడు దేవుని *Shekinah* అతనిని ఆవరించియుండిందని చెప్పుకొనబడింది (నిర్గమకాండము 34:29, 30 చూడుము). దేవుని ఆత్మతో పాటు, మహిమాన్వితమైనదై యుండిన దేవుని సొంత సన్నిధి ప్రసన్నత వారిపై ఉండిందని పేతురు తన పాఠకులకు తెలియజెప్పుచుండెనని సెల్విన్ తర్కిస్తున్నాడు.

మరొక ప్రక్క, యెషయా 11:1, 2లోని భాషను, సామాన్యంగా క్రీస్తుకు అన్వయింపబడు భాషను, పేతురు అనుకూలించుకొని దానిని క్రైస్తవులకు అన్వయిస్తున్నాడని మైఖేల్స్ చెప్పుతున్నాడు.[4] సెల్విన్ అర్థవివరణనుబట్టి చూస్తే, పేతురు యూదా మతబోధకుల అర్థవివరణ పాఠశాలలతో సామరస్యమును సాధిస్తున్నవాడై యున్నాడని చెప్పుకొనవలసి యుంటుంది, అయితే దీనికి ఆశించినంత మద్దత్తు లభించడం లేదు. మైఖేల్స్ చెప్పుతున్న అర్థవివరణనుబట్టి చూస్తే, యెషయా 11:1, 2 గూర్చి ఆ రోజుల్లో ప్రబలియుండిన క్రైస్తవ అనువాదమును పేతురు చెప్పుకోదగినంతగా మార్చాడని చెప్పుకొనాల్సి యుంటుంది, అయితే అది ఆధారాలులేని అభిప్రాయంతో కూడిన పరిష్కారమవుతుంది. అత్యధిక అనువాదముల అభ్యాసమును అనుసరించడం ఈ సమస్యకు అత్యంత సంతృప్తికరమైన పరిష్కారమై యున్నది. ఈ పాఠాంతరము ఆధారంగా, ఆదికాలంలో నకలు వ్రాయుచుండిన శాస్త్రి చేత రెండవ వ్యాసం ఏమరుపాటుతో మూలగ్రంథ పాఠంలో చేర్చబడింది.

క్రీస్తు నిమిత్తమై విశ్వాసి ఎగతాళి చేయబడినప్పుడు లేదా నిందింపబడినప్పుడు, అతనిపై దేవుని అనుగ్రహము లేదా దీవెన ఏదో ఒక విధంగా లేదా కొంత మేరకు సాధారణ పరిస్థితులను మించి నిలిచియుంటుందని పేతురు చెప్పుతున్నట్లు అగుపిస్తుంది. క్రైస్తవునికి వాని ఆత్మసంబంధమైన వనరుల నిమిత్తమైన అవసరత అధికమగుచుండు

కొలది, వాని అవసరతలు తీర్చడానికి దేవుడు అందుబాటులో ఉంటున్నాడని ఆయన భావించి యుంటాడు. దేవుడు తన ప్రజల నుంచి విధేయతను మాత్రమే కోరడు, వారు విధేయులగుటకు అవసరమైన శక్తిని సహితం ఆయన సమకూర్చును. మానవ ఆత్మకును మరియు దేవుని **ఆత్మ**కును మధ్యగల మనస్తత్వ శాస్త్ర సంబంధమైన అన్యోన్య ప్రభావం వివరింపశక్యముకానిదై యున్నది, కాని వాగ్దానం స్పష్టమైనదై యున్నది. అదే సమయంలో, ఒకడు సొంతగా సృష్టించుకున్న పాపమను చిక్కులో నుంచి దేవుని కృప వానిని విముక్తి చేయునని ఏ క్రైస్తవుడైనను ఊహించుకొన కూడదు. మానవ బాధ్యత మరియు వాని ఎంపిక, దేవుని ఆత్మతో, విశ్వాసి అంతరంగములో ఎలా ముఖాముఖిగా ఎదురుపడుతుందో, ఇది దేవుని జ్ఞానమునకే వదిలిపెట్టాల్సిన విషయాల్లో మరొకటై యున్నది.

**వచనము 15.** ఇతరులు వారిపై నిందారోపణ చేయడానికి వ్రేలెత్తి చూపించుటకైనను అవకాశము లభించని మాదిరి జీవితములు తన పాఠకులు జీవించాలని పేతురు ఈ పత్రికయందంతటను తాపత్రయపడుచుండెను (2:12, 20; 3:17). మానవ దౌర్బల్యం దుర్బలమైనదై యుండుటనుబట్టి, మానవుడు అవమానపరచబడినప్పుడు లేదా అపవాదులు మోపబడినప్పుడు అదే విధంగా ప్రతీకారము చేయుటకు ఉన్ముఖుడగుచుండును. ఇంతకు మునుపు పేతురు యేసు ప్రదర్శించిన మాదిరిని సూచించాడు. ఆయన దూషింపబడినప్పుడు, "బదులు దూషింపలేదు" (2:23). ఇంకా, అన్యజనులై యుండి క్రీస్తునంగీకరించిన ప్రతి ఒక్కరు పరిశుద్ధత పట్ల కలిగియుండాల్సిన కట్టుబాటును ఆశించినంత గంభీరంగా పరిగణించియుండుట సంభావ్యము కాదు. క్రైస్తవులు వారు చేయని నేరానికి శ్రమననుభవించునప్పుడు, క్రీస్తు నామమును సొంతం చేసికోడానికి ఎంచుకున్నందుకు శ్రమనొందినప్పుడు, ప్రభువు కోరుతున్న జీవితమును జీవించుచున్నందుకు శ్రమననుభవించినప్పుడు, మహిమ కలుగుతుంది. ఏదియేమైనా, క్రైస్తవులమని చెప్పుకుంటూనే క్రీస్తును వెనుకకు నెట్టేసి వారు చేసే దుష్ క్రియలను సమర్థించుకొనడమనేది లజ్జాకరమైన విషయమై యున్నది. "మీరు లోకము యెదుట ప్రదర్శించు మాదిరి విషయంలో సుతిమెత్తని స్వభావంగలవారై యుండుడి" అనేది పేతురు మాటల ధ్వనింపై యున్నది. "మీరు తప్పు చేసినప్పుడు, మీరు చూపించు మాదిరి విశ్వాసుల సమూహమంతటికి ప్రతిబింబమై యుంటుందని, ఆ మాటకొస్తే, అది ప్రభువునే ప్రతిబింబించునదై యుంటుందని జ్ఞాపకముంచుకొనుడి."

పేతురు నిర్దిష్టంగా పేర్కొంటున్నాడు. క్రైస్తవులు 'చేసారని' నిందారోపణ చేయడానికి అవకాశమియ్యకూడని నాలుగు విషయాలను మనముందుంచుతున్నాడు. జాబితాలో ఇవ్వబడిన కార్యకలాపములకు గల ఆస్కారము గూర్చిన విషయం కొంచెం తికమకపెట్టుచున్నదిగా ఉన్నది. **మీలో ఎవడును నరహంతకుడుగా గాని, దొంగగా గాని, బాధ అనుభవింప తగదని** అపొస్తలుడు రచించాడు. చర్చింపబడుతున్న పాపములు, అనగా నరహత్య మరియు దొంగతనము, వీటి పేర్లు పేర్కొనవలసిన అవసరమే లేనంతటి భయంకరమైన పాపములై యున్నవి. ఎవరైనా, క్రైస్తవులలోనే అత్యంత నిర్లక్ష్య భావంగలవాడైనను, నరహత్యను మరియు దొంగతనాన్ని సమర్థించడానికి ప్రయత్నిస్తాడా? మూడవ విషయం, **దుర్మార్గుడు**, అర్థమేలేనంతటి సర్వసాధారణమైన విషయమయ్యింది. నాలుగవది, **పరులజోలికి పోవువాడు,** పేతురు కల్పించిన పదమై యుంటుంది. ఈ

సందర్భం కంటె ముందు గ్రీకు సాహిత్యంలో ఎచ్చటను ఆ పదము అగుపించదు. పేతురు రచించిన రెండు శతాబ్దముల తరువాత, "పరులజోలికి పోవువాడు" అని అర్థమిచ్చు పదం ప్రయోగంలోనికి వచ్చింది, కాని పేతురు యొక్క భావమేమైయుండెనో ఖచ్చితంగా చెప్పరాదు.

దీనికి అంత ప్రాముఖ్యత లేకపోయియుండవచ్చు, కాని పేతురు ఈ పదమును చివరి విషయమునకు ముందు, "as" (*hōs*)గా పునరుక్తం చేసాడు, అయితే దీనిని అనువాదకులు తరచుగా చూపించడంలేదు. బహుశా ఇది శైలికి సంబంధించిన విషయమై యుండవచ్చు, కాని ఈ పదము పునరుక్తం చేయబడుచున్నందున తన పాఠకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేతురు భావించి యుండవచ్చు. వాస్తవమునకు, చివరి మాటను అమర్చవలెనని తానాశించిన గుంపు గూర్చి సులభంగా గ్రహించదగు ఒక అభిప్రాయం కలిగించడానికి ఈ మాటలు ఆకర్షణీయంగా ఉండునట్లు నివేదింపబడినవని, మొదటి మూడింటి ఉత్సాహకరహితమైన స్వభావం తెలియజెప్పవచ్చు. పేతురు ఆశించిన అసలైన విషయమేమనగా, వారిలో ఏ ఒక్కరైనను "పరులజోలికి పోవువాడై" యుండకూడదు, గనుక తన పాఠకులు ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనించవలసి యున్నది. ఈ పదము ఇతర అనువాదములలో "పరులజోలికిపోవువాడు" (NIV) అనియు "కొంటెపనులు చేయువాడు" (NRSV) అనియు అనువదింపబడింది. పేతురు ప్రయోగిస్తున్న నాలుగవ పదము, "పరులజోలికి పోవువాడు," *allotriepiskopos* అను గ్రీకు పదము నుంచి ఉత్పన్నమగుచున్నది. అది రెండు గ్రీకు పదములు కలిసియున్న ఒక ద్వంద్వ పదమై యున్నది. మాటలోని మొదటి భాగము *allotrios* నుంచి అరువు తెచ్చుకొనబడింది, ఇది ఒక విషయం మరొకరికి సంబంధించినదిని వర్ణించు ఒక విశేషణమై యున్నది. ప్రత్యామ్నాయంగా, ఒకరు విదేశస్థులని, లేదా శత్రువని కూడ ఈ పదము సూచింపవచ్చు. మాటలోని రెంవ భాగం *episkopos*, పదము 1 పేతురు 2:25లో "అధ్యక్షుడు" అని అనువదింపబడింది. ఫిలిప్పీయులకు 1:1, 1 తిమోతి 3:2లోను, మరియు మరొక చోటను, ఈ పదము KJVలో "అధ్యక్షుడు" అని అర్థమిచ్చు పదముగా అనువదింపబడింది. NASB మరియు NIV అనువాదములు, "పైవిచారణకర్త" అనే పదమును ఇష్టపూర్వకంగా ఎంపిక చేసుకొనుచున్నవి. గ్రీకు సాహిత్యం ప్రకారం *episkopos*, ఒక పరిస్థితి గూర్చిన బాధ్యత అప్పగింపబడి, ఒక విజేత లేదా చెలామణిలో నున్న ప్రభుత్వ ఉత్తరువుల పక్షంగా దాని విషయమై పైవిచారణ చేయుచుండినవాడై యుండినాడు. విజయం సాధింపబడుట వలన లేదా భూకంపం వలన విధ్వంసమైన పట్టణం గూర్చి కూడ బాధ్యత అప్పగింపబడినవాడై యుండవచ్చు. గనుక అతడు ప్రభుత్వ ఉత్తరువుల మేరకు పట్టణంలోని మౌలిక సదుపాయాలు పుననిర్మింపబడు కార్యభారమును చేపట్టవలెను.

ఈ రెండు పదములను కలుపుతూ, తన పాఠకులు వారికి ప్రమేయంలేని పనుల్లో జోక్యం చేసుకోవద్దని పేతురు వారిని మందలించియుండవచ్చు. బహుశా తన పాఠకులు మితిమీరిన అమితోత్సాహంగలవారై, వీధుల మూలల్లోను ఇతర బహిరంగ స్థలాల్లోను నిలువబడి, వారి చుట్టూర వారు చూచుచుండిన విగ్రహారాధనను మరియు అవినీతిని ఖండించి యుండవచ్చు. "ప్రజలందరి నీతిని కాపాడటానికి వారే బహిరంగంగా బాధ్యులై యున్నారని తమ్మును తాము ఎంచుకొనిన క్రైస్తవులను అతడు ఎరిగియుండవచ్చు."[5]

ఇటువంటి ప్రవర్తన మూలాన అన్యమతారాధికుల వ్యతిరేకత తీవ్రతరమై యుండవచ్చు. తత్ఫలితంగా విశ్వాసులు అనవసరంగా శ్రమలు ఎదుర్కొని యుందురు. ఏదియేమైనా, *allotriepiskopos* అనే పదము, పోల్చుకోదగినంత హానికరముకాని "కొంటె పనులు చేయువాడు" లేక "పరులజోలికి పోవువాడు" అనే పదము కంటె బలమైనదై యుండవచ్చు. ఈ పదము కలవరం కలిగించేవాడు, విధ్వంసక చర్యలు చేపట్టువాడు, లేదా విప్లవకారుడని కూడ మనము పిలిచే పదమునకు ఎక్కువ దగ్గరి సంబంధంగలదై యుండవచ్చు.

ప్రస్తుతం పరిపాలనాధికారంలో ఉండిన ప్రభుత్వ పాలకుల అధికారం గూర్చి పేతురు మరియు తన పాఠకులు కూడ అతిగా ఉత్సాహవంతులై యుండలేదని చెప్పుకోడానికి ఈ పత్రికలో కొన్ని సూచనలు కలవు. 2:13-17లో, తన పాఠకులు అధికారుల యెడల మర్యాదపూర్వకంగా మెలగుచు వారికి లోబడుచున్నవారై యుండవలెనని వారిని బ్రతిమలాడాల్సిన అవసరమున్నదను అనుభూతి అపొస్తలునికి కలిగింది.[6] వారు ఎదిరించగలిగినప్పుడెల్లా రోమా ప్రభుత్వ అధికారాన్ని ఎదిరించడం వారి కర్తవ్యమై యున్నదని కొందరు క్రైస్తవులు నమ్మారని చెప్పుకోడానికి ఇదొక సూచనయై యున్నదా? ఇంకా, 5:13లో, బబులోనులోని "ఆమె" (సంఘమని స్పష్టమగుచున్నది) నుంచి పేతురు తన అభినందనములను అంపుతున్నాడు. బబులోను అనగా, రోమా పట్టణమని తన పాఠకులు అర్థం చేసుకోవాలని పేతురు ఆశించియుండినట్లయితే, అతడు మరియు వారు రోమనుల ప్రపంచం మరియు రోమా ప్రభుత్వం విషయంలో కలిగియుండిన అభిప్రాయము గూర్చి ఆయన ఒక ప్రాముఖ్యమైన ప్రకటన చేసాడని చెప్పుకొనవచ్చు. తన పాఠకులు దూరంగా ఉండవలసిందని పేతురు పేర్కొన్న నాలుగు కార్యకలాపముల సాధ్యత గూర్చిన పూర్తి పర్యాలోచనలో, చివరి దానికి సంబంధించిన ఆదేశములు వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరముండింది. ఇంతేగాక, వారిని పరిపాలించుచుండిన ప్రభుత్వములను కూలదోయవలెనను తలంపు వారికి రాకూడదని చెప్పడం. వారికి అవసరమై యుండిన ఆదేశమై యుండింది. ఆ ప్రభుత్వములు వారందరికి బహుగా విరక్తి కలిగించుచుండినవై యున్నప్పటికిని, క్రమసహితమై ప్రభుత్వములు విశ్వాసులకు దీవెనకరమైనవై యుండినవి.

**వచనము 16. క్రైస్తవుడు** అనే పదం క్రీస్తును వెంబడించుచున్నవారిని సూచిస్తూ క్రొత్త నిబంధనలో మూడు పర్యాయాలు అగుపిస్తుంది. ఇతర రెండు సందర్భములు అపొస్తలుల కార్యముల గ్రంథంలో ఉన్నాయి. సిరియా దేశంలోని అంతియొకయలో అన్యజనుల సంఖ్య అత్యధికంగా ఉండిన సంఘం నవయౌవనంలో ఉండినప్పుడు (దాదాపు క్రీ.శ. 45), "మొట్టమొదట అంతియొకయలోని శిష్యులు క్రైస్తవులనబడిరని" లూకా గ్రంథస్థం చేసాడు (అపొస్తలుల కార్యములు 11:26). "అనబడిరి" లేక "పిలువబడిరి" (*chrēmatizō*) అను పదమునకు "దైవికముగా పిలువబడిన" అను అర్థము కూడ కలదు. దేవుడు ఈ పేరును అచ్చట నివసించుచుండిన ప్రవక్తలలో ఒకని ద్వారా బయలుపరచి యుండును. సుమారు పదిహేను సంవత్సరాల కాలం గడచిన తరువాత, రాజైన అగ్రిప్ప II యెదుట పౌలు తనను తాను ప్రతిరక్షించుకొనుచుండెను. అపొస్తలుడు అడిగిన ప్రశ్నకు ప్రతిస్పందిస్తూ, రాజైన అగ్రిప్ప, "ఇంత సులభముగా నన్ను క్రైస్తవుని చేయ జూచుచున్నావే" అని పలికాడు (అపొస్తలుల కార్యములు 26:28). రాజు, వెక్కిరిస్తున్న ధోరణిలో మాటలాడి యుండవచ్చు. రాజుగారి మాటలు బహుశా ఒక ప్రశ్నగా మార్చబడి యుండును, లేదా రాజు నిజముగానే

చిత్తశుద్ధిగలవాడై పలికియుండవచ్చు. అర్థం, ఆశించినంత స్పష్టంగా లేదు. "క్రైస్తవుడు" అను మాట మొదటి శతాబ్దం ముగింపు మరియు రెండవ శతాబ్దం తొలి రోజుల వరకు కూడ విశ్వాసులకు సామాన్యమైన పేరైయుండలేదనేది మాత్రం స్పష్టంగా ఉన్నది. ఈ పదమును ఇగ్నేషియస్ తన ఉత్తరములలో అనేక పర్యాయాలు ప్రయోగించాడు,[7] *Didache*లో[8] అది ఒక్కసారి కనబడుతుంది – ఇవన్నీ సర్వసాధారణంగా క్రీ.శ. 115 నాటి ముందటి తేదీగలవై యున్నవి. రెండవ శతాబ్దము తొలి రోజుల్లో, టేసిటస్, స్యూటోనియస్, మరియు ప్లిని వంటి క్రైస్తవేతరులైన ల్యాటిన్ గ్రంథకర్తలు కూడ ఈ పదమును స్వతంత్రంగా ప్రయోగించారు. "క్రైస్తవుడు" అను మాట తొలి రోజుల్లో అన్యమతారాధికుల చేత క్రైస్తవులకు కళంకమును ఆపాదించడానికి ఉపయోగింపబడి యుండవచ్చు. ఇటువంటి పరిస్థితులను పట్టించుకొనకుండా, ఈ పేరును ఎటువంటి జంకుకొంకు లేకుండా ఆలింగనము చేసుకున్నారు.

ఒకడు క్రైస్తవుడుగా శ్రమను అనివార్యంగా అనుభవించవలసినప్పుడు, అందులో అవమానమేమియు లేదు, పైపెచ్చు దానిలో ఆశీర్వాదం దండిగా కలదు. తన పాఠకులు క్రీస్తునంగీకరించిన మీదట దైవాధీనమైన పరిస్థితిలో ఉండిరని పేతురు ఎరిగియుండెను, మరియు దానికి తోడుగా, వారి జీవిత విధానం, వారు విపరీతమైనవారుగాను, తమ సమకాలీనులతో సహవాసేచ్ఛలేనివారై యున్నట్టుగాను ఉండింది. వారు ప్రాచీన ప్రజలైన లేదా ఆధునిక లోకులైనా, మతమనేది ప్రజల జీవితాల్లోని అత్యంత సంరక్షకమైన శక్తులలో ఒకటై యున్నది. ఒక నూతన విశ్వాసమును అనుకూలించుకొనువారు ఇతరులు అనుమానపడటానికి మరియు నమ్మకముంచకుండుటకు ప్రధాన అభ్యర్థులై యుందురు. సామాజిక కీడులు మరియు స్వాభావికమైన ఉపద్రవములకు సహితం హేతువు క్రైస్తవులే యను నింద మోపబడుతుంది. ఒకడు శ్రమపడవలసి యున్నట్లయితే, దాని కొరకు ఎదురుచూడటమే మంచిదని పేతురు సెలవిచ్చాడు. క్రైస్తవులమైన మనము మన జీవితములు మాదిరికరమైన మనుగడతో కూడిన జీవితములై యున్నవని ఇతరుల యెదుట ప్రదర్శింబడవలెను, అప్పుడు మనము చేసెడు తప్పులకు మనలను ఎవరును అన్యాయంగా నిందించరు. మన నైతిక జీవితములలో, మన పౌర సంబంధమైన బాధ్యతలలో, ప్రభుత్వ అధికారాల యెడల మర్యాద, మన కుటుంబ జీవితము – మనము చేసే సమస్తములోను ఒకరు వ్రేలెత్తి చూపిస్తూ ద్వేషించగలుగుటకు లేదా మన యెడల అన్యాయంగా వ్యవహరించడానికైనను ఎటువంటి అవకాశన్ని ఈయకూడదు. ఇవన్నియు చేసినప్పటికిని, క్రైస్తవులముగా మనము శ్రమనొందినట్లయితే, మనము **సిగ్గుపడనవసరము లేదు.**

క్రైస్తవుడు తప్పనిసరిగా శ్రమనొందినప్పుడు, **వాడు ఆ పేరునుబట్టియే దేవుని మహిమపరచవలెను** ఎందుకనగా వాని ఒప్పుకోలు మరియు వాని ప్రవర్తన లోకముపై ప్రభావము చూపుచున్నదని చెప్పడానికి శ్రమ ఒక నిదర్శనమై యుంటుంది. "మనుష్యులందరు మిమ్మును కొనియాడునప్పుడు మీకు శ్రమ; వారి పితరులు అబద్ధ ప్రవక్తలకు అదే విధముగా చేసిరని" యేసు సెలవిచ్చాడు (లూకా 6:26). ఒకడు తన జీవిత విధానాన్ని, లోకము యొక్క నమ్మకములు మరియు పోకడపై స్వతఃస్సిద్ధంగా నేరారోపణ చేయు సూత్రముల ననుసరిస్తూ కొనసాగించునప్పుడు, వానికి ఎటువంటి అవరోధమైనను అడ్డుతగలదని అనుకొనరాదు. అనుభవింపబడు శ్రమ అంతటిలో అంతమైనట్లయుతే,

దానికి విలువేమి ఉండదు; కాని అదే శ్రమ దైవభక్తికి సాక్ష్యముగా నిలిచినప్పుడు "దేవుని మహిమపరచుటకు" అదొక సదవకాశమవుతుంది. అనగా, దేవుని రాజ్యము మనుష్యుల మధ్య ప్రబలుతున్నదని చెప్పుకొనవచ్చు.

"క్రీస్తు నామము నిమిత్తము" నిందింపబడినవారు లేదా ఎగతాళి చేయబడినవారు ధన్యులని పేతురు 4:14లో చెప్పాడు, "ఈ నామము," ఏ నామమునుబట్టి అతడు దేవుని మహిమపరచవలెనో ఆ నామము, క్రీస్తు నామము గూర్చిన ప్రస్తావనయై యున్నదా? లేక బహుశా దేవుని నామమును సహితం సూచిస్తుందా? ఇది సాధ్యమే, కాని ప్రస్తుత సందర్భముతో సన్నిహిత సంబంధంగల నామం, "క్రైస్తవుడు" అయియున్నది. క్రీ.శ. 60 సంవత్సరముల మధ్య కాలంలో, అప్పుడే విశ్వాసుల ఈ నామమును ఆలింగనము చేసికొనుట ఆరంభమయ్యిందని పేతురు ప్రస్తావన సూచిస్తుంది. ఈ నూతన మతమును మరియు దానిని హత్తుకొనినవారిని పూర్తి ఏవగింపుతో అంగీకరించినవారిలో యూదులు మరియు అన్యమతారాధికులు ఉండిరి. వారి దృష్టిలో, "క్రైస్తవుడు" అను పేరు వినబడితే చాలు, అది అపనమ్మకంతో లేదా కోపతాపమునుబట్టి ఎరుపెక్కిన ముఖంతో స్వీకరింపబడింది. పేతురుకైతే, ఆయన సిగ్గుపడటానికి ఇటువంటి ప్రతిస్పందన ఎవ్విధంగాను ఒక హేతువై యుండలేదు. "ఈ నామము"లో, విశ్వాసమును ఒప్పుకొనుటనుబట్టి శ్రమ ఎదురైనప్పుడు, ఆయన మరియు అతని పాఠకులు దేవుని మహిమపరచినవారయ్యారు.

### నమ్మకమైన సృష్టికర్తకు ఆత్మను అప్పగించుట (4:17-19)

**17తీర్పు దేవుని ఇంటియొద్ద ఆరంభమగు కాలము వచ్చి యున్నది; అది మన యొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును? 18మరియు నీతి మంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు? 19కాబట్టి దేవుని చిత్తప్రకారము బాధపడువారు సత్ ప్రవర్తన గలవారై, నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకొనవలెను.**

వర్తమానకాలం శ్రమను అనివార్యం చేస్తుంది; భవిష్యత్‌కాలం మహిమను వాగ్దానం చేస్తుంది. విశ్వాసులు అనుభవించుచుండిన శ్రమల దృష్ట్యా అపొస్తలుడు అంత్యకాలము గూర్చి వారికి చేయుచుండిన విన్నపము అతని నిలకడైన ప్రతిస్పందనయై యున్నది. క్రొత్త నిబంధనలోని కల్పాంతకాలం శాస్త్రం వర్తమానకాలంలో క్రైస్తవులు జీవించవలెనని కోరబడుచున్న విషయాలకు మరియు రానైయున్న యుగములోని జీవము గూర్చిన నిరీక్షణకు ప్రయోజనకరమైనదై యుంటున్నది. పేతురు మరియు అతని పాఠకులకైతే, రానైయుండిన యుగం ఊహా మాత్రమయిన అంశం కానిదైయుండింది. అది లోకంలోనికి అదివరకే అడుగిడుచుండింది. ప్రభువు రాక సమీపంగా ఉండింది (4:7).

**వచనము 17.** క్రొత్త నిబంధనలో, పరలోక రాజ్యం వర్తమాన యుగంలోనికి ప్రవేశిస్తుండగా, ఈ రాజ్యంము పూర్తి నెరవేర్పు వారి మధ్య త్వరలో ప్రవేశించనై యుండిందను అవగాహనతో విశ్వాసులు జీవించుచుండిరి. ఇంకా, వర్తమానకాలంలో, "పవిత్రరాలైన కన్యక" (2 కొరింథీయులకు 11:2) వలె, పెండ్లి కుమారుని కోసం ఎదురుచూస్తూ, వారు సిద్ధపడినవారైయుండనట్లు దేవుని ఇశ్రాయేలును దేవుడు శుద్ధిచేస్తూ పవిత్రపర్చుచుండెను.

**తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది** అని పేతురు చెప్పుచున్నాడు. ఈ యుగంలో, ఆయన మంచితనము మరియు పరిశుద్ధతకు సాక్ష్యముగా నుండు ఒక ప్రజను పిలువడానికి మరియు వారిని మలచడానికి దేవుడు ఆందోళన చెందుతున్నాడు. క్రైస్తవులు శ్రమల ననుభవించుచుండినప్పుడు, ఒక కోణంలో దృష్టిస్తే. దేవుడు వారికి తీర్పు తీర్చుచుండెనని అర్థమగుచున్నది. అలాగైతే దీని ఫలితం విశ్వాసులైనవారి విషయంలో అది విశ్వాససహితంగా పున:రుద్ధరింపబడిన నిబద్ధత మరియు మంచితనమై యుంటుంది.

NASBలో "గృహపరివారం" అని అనువదింపబడిన పదము గ్రీకులో "ఇల్లు" (*oikos*)అని సామాన్య అర్థమిచ్చుచున్నదనే విషయం గమనింపదగినదై యున్నది. ఈ రూపరాలంకారము దేవుని ప్రజలను ఒక గృహపరివారంగా కాదు కాని ఒక ఇల్లుగా సూచిస్తున్నది. ఇందులో తేడా ఉన్నది. క్రైస్తవులను పేతురు గృహపనివారమని పిలిచియున్నట్లయితే, విశ్వాసులు ఒకరి మీద మరొకరు ఆధారపడుచుండు అంశము, ఒక కుటుంబములో నెలకొనియుండు అన్యోన్య అనురాగం తలంపుల్లోనికి వస్తుంది. ఏదియేమైనా, పేతురు ఆలోచన ఈ కోణంలో కొనసాగడం లేదు. ఆయన 2:5లో ప్రయోగించిన మందిరమును గూర్చిన మన:కల్పనను విడిచిపెట్టలేదు. విశ్వాసులందరు దేవుని మందిరముగా, ఆయన పరిశుద్ధ ఆలయముగా కలిపి కట్టబడియున్నారు. "సంఘము" అనే పదం పేతురు రాసిన మొదటి పత్రికలో అగుపించకపోయినప్పటికిని, చర్చింపబడుతున్న అంశం దానికి సంబంధించినదే. పేతురు "ఇల్లు" అనే పదాన్ని ప్రయోగిస్తున్నాడు, ఇది పౌలు ప్రయోగించినట్లే ఉన్నది: "అయినను నేను ఆలస్యము చేసిన యెడల దేవుని మందిరములో [*oikos*], అనగా జీవముగలదేవుని సంఘములో [*ekklēsia*], జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది" (1 తిమోతి 3:15).

దేవుడు ఇశ్రాయేలుతో చేసినట్టుగానే ఆయన తన సంఘమును ప్రేమించాడు మరియు సంఘముతో కూడ కదలుచుండినాడు. ఆయన ప్రజలు పరిశుద్ధులై యుండవలెనని ఆయన ఉద్ఘాటిస్తున్నాడు. ఆయన వారికి తీర్పు తీర్చాడంటే, వారు ఆయన ప్రజలై యుండిరని చెప్పుకొనడానికి అదొక సాక్ష్యమైయున్నది. వారి చుట్టూర యుండిన జనాంగములలో ఆయన అలక్ష్యముచేసిన అవే విషయాలు వారు చేయుచుండినందుకు, ఆయన వారిని గట్టిగా గద్దించుచున్నాడని వారికి బుద్ధిచెప్పడానికి ఆయన వారి మీదికి అగ్ని పంపించాడు. వారు కూడ ఇతర జనాంగముల వలె తయారగుటకు అనుమతించడానికి ఆయన నిరాకరించాడు. "'అన్యజనులేమి భూమి మీద యే జనులేమి చేయునట్లు మేమును కొయ్యలకును రాళ్లకును పూజచేతుమని మీరనుకొనుచున్నారే. మీరు ఇచ్ఛయించినదాని ప్రకారమెన్నటికిని జరుగదు" (యెహెజ్కేలు 20:32). దేవుడు ఇశ్రాయేలును శుద్ధిచేసినట్లుగానే, ఆయన పిలిచినవారిని ఇప్పుడు ఆయన శుద్ధిచేస్తున్నాడు. పేతురు "తీర్పు తీర్చుట" అని అర్థమిచ్చు సంబంధిత క్రియా పదమును అనేక పర్యాయములు ప్రయోగించినప్పటికిని, ఈ పత్రికలో ఆయన ఇచ్చట మాత్రమే "తీర్పు" (*krima*) ను నామవాచక ప్రయోగిస్తున్నాడు. శ్రమల ననుభవించుట సంతోషించడానికి మరియు దేవుని మహిమపర్చడానికి ఒక సదవకాశమై యుండింది ఎందుకనగా శ్రమ (1) ఆయన తన ప్రజల ద్వారా దేవుడు ప్రపంచంపై ప్రదర్శించుచుండిన ప్రభావము, మరియు (2) ఆయన తన ప్రజలను మల్చుచుండిన పరిశుద్ధతా ప్రతిరూపం

గూర్చి అది సాక్ష్యమిచింది.

అపొస్తలుని వాదము తక్కువైన దాని నుంచి ఎక్కువైన దానికి వెళ్లుచుండిన ధోరణిలో ఉండింది. అయితే ఆయన వారి మీదికి పంపిన దాని కంటె, అవిధేయులైనవారి మీదికి పంపనై యుండిన గొప్ప శ్రమ గూర్చి ఊహించుకొనవలసిన విషయాన్ని ఆయన తన పాఠకులకే వదిలిపెట్టాడు. దేవుడు తాను ప్రేమించువారికి తీర్పు తీర్చుచు వారిని శుద్ధిపర్చుచున్నట్లయితే, **దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును?** వర్తమానకాల యుగంలో తన ప్రజలు శ్రమను అనుభవించుటను దేవుడు అనుమతిస్తున్నారు, తద్వారా ఆయన వారిని శుద్ధిపర్చుచు పవిత్రపర్చుచున్నాడు, అయితే అవిధేయులను ఆయన అలక్ష్యముచేయుచున్నాడు. "క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు" (4:13; 1:7; 5:1 చూడుము) ఆయన శుద్ధిపరచినవారు ఊహలకందనంతగా ఆనందిస్తారు, "దేవుని సువార్తకు అవిధేయులైనవారు" ఊహింపవలసినవికానంతగా దుఃఖిస్తారు. "దేవుని సువార్త" యొక్క సందేశమేమనగా, దేవుడు తాను చేసిన వాగ్దానముల ప్రకారం ఈ లోకమునకు తన కుమారుని పింపించాడు, ఆ కుమారుడు సకల మానవుల పాపముల ప్రాయశ్చిత్తార్థమై మరణించాడు, మరియు మృతులలో నుంచి తిరిగి లేచుట ద్వారా ఆయన తన కుమారుడై యుండెనని దేవుడు ఘోషించాడు. ఈ సువార్తను పౌలు 1 కొరింథీయులకు 15:1–4లో సంగ్రహించి రాసాడు.

**వచనము 18.** సామెతలు 11:31ను ఉదహరించి పేర్కొనడం ద్వారా పేతురు తన వాదమును బలపర్చుతున్నాడు. ఉదాహరించి చెప్పబడిన ఈ మాటలు, ఒక అనుబంధ భాగం మినహాయించి, సెప్టువజింట్‌నులో (LXX) ఉన్నది ఉన్నట్టుగా, మాటకు మాట (నోటితో చెప్పినది, వ్రాసినది) ఉన్నాయి. ఈ వాక్యభాగం, పేతురు చెప్పుచున్న విషయాన్ని బలపర్చునదిగా తోడగుటకు, తరువాత తట్టిన ఆలోచనయై యుండుట అసంభవం. 4:12లో ఆరంభమైన వాక్యభాగంలోని అవే ఆలోచనల పరంపరల చేత అపొస్తలుడు నడిపింపబడుతున్నాడని తెలియుచున్నది. ఈ జీవితంలో అనుభవింపబడు శ్రమ, దేవునితో కూడ జీవింపబడు జీవితం కొరకు ఆయన ఏర్పరచుకొనిన ప్రజలు సిద్ధపర్చబడుచున్నారనుటకు నిదర్శనాధారమై యుండింది. దేవుని సువార్తకు అవిధేయులైన వారికి తీర్చబడు తీర్పు వలన శ్రమ యింకా ఎక్కువ తీవ్రతరమైనదై యుంటుంది.

ఈ వచనమును KJV, "నీతిమంతుడే రక్షింపబడుట దుర్లభమైతే, భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు?" అని అనువదిస్తుంది. ఈ మాటల తీరు అపార్థం కలిగించేదిగా ఉన్నది. నీతిమంతులు సహితం బొటాబొటిగా రక్షింపబడుదురని ఈ వాక్యభాగం చెప్పుచున్నదని చదువరులు అర్థం చేసికొనవచ్చు. అయితే పేతురు చెప్పుచున్న విషయం ఇది కాదు. విశేషంగా, రక్షింపబడు మార్గంలో వెళ్లునప్పుడు నీతిమంతులు కష్టకాలముల గుండా జీవించవలసి యున్నదని ఆయన చెప్పుచుండెను. దేవుని మహిమ బయలుపరచబడుచు ఆయన తీర్పు తీర్చబడుచుండు కాలములో శ్రమలు కలుగునని ఎదురుచూడాల్సిందే. విషయం ఇదైనప్పుడు, పేతురు ఒక అలంకారయుక్తమైన ప్రశ్న అడుగుచున్నాడు: "దేవుని సువార్తకు అవిధేయులైనవారికి దేవుడు ఎంత తీవ్రతరమైన శ్రమను దాచియుంచాడని ఒకడు భావించాలి?" చివరకు నీతిమంతులు రక్షింపబడుదురు. ఈ విషయంలో సందేహమేమీ లేదు. అనిశ్చయత, **భక్తిహీనులు** మరియు **పాపియు** ఎంత కాలం శ్రమపడాలని దేవుడు

ఏర్పాటు చేసియున్నాడను విషయమును గూర్చినదై యున్నది. ఈ వచనంలో పేర్కొనబడిన భక్తిహీనులు మరియు పాపియు, దీనికి ముందటి వచనంలో పేర్కొనబడిన దేవుని సువార్తకు అవిధేయులైనవారే అయియున్నారు. సామెతల గ్రంథంలో నుంచి తీసికొనబడిన వాక్యభాగం వెనువెంటనే విశ్వాసులకు ప్రోత్సాహమును కలుగజేస్తుంది ఏలయనగా చివరకు వారే నిజమని నిరూపింపబడుదురు, మరియు సువార్తకు అవిధేయులైనవారికి అదొక హెచ్చరికయై యున్నది.

**వచనము 19.** క్రొత్త నిబంధనలోని ఇతర భాగముల వలెనే, కల్పాంతకాల శాస్త్రం మనకు నైతికంగా కూడ ప్రయోజనకరమైనదై యుంటున్నది. ప్రభువు తిరిగి వచ్చుననియు, పరిశుద్ధులకును పాపులకును తీర్పుతీర్చబడుననియు పేర్కొనబడటం, ఈ యుగంలో దేవుని ప్రజలు పరిశుద్ధులై యుండుట ఆవశ్యకమైన అంశమైయున్నదని గుర్తుచేయడానికి పనికివస్తుంది. క్రైస్తవ విశ్వాసులు ఏమైయుండవలెనని క్రీస్తు వారిని సిద్ధంచేసెనో, అదే అయియుండగలుగునట్లు వారు తమ నిర్ధారణను ద్విగుణీకృతం చేసికొనవలెను. తన రెండవ పత్రికలో, అంత్య తీర్పు గూర్చి పేతురు విదితమైన వర్ణనను అనుసరిస్తూ: “ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి గనుక, ... మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను!” అని రాస్తున్నాడు (2 పేతురు 3:11, 12).

యేసు శ్రమనొందినప్పుడు, భక్తిహీనుల చేత ఆయన దూషింపబడినప్పుడు, “న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొనెను” (1 పేతురు 2:23). కాబట్టి, ఆయనను అనుసరించు ఆయన శిష్యులు సహితం ఇదే చేయలి. **దేవుని చిత్తప్రకారము బాధపడుట** అనగా, యేసు నిరపరాధిగా బాధపడినట్లే, నిరపరాధులముగా బాధపడుట అని అర్థం. తమ్మును తాము ఆయనకు అప్పగించుకొనినవారు శ్రమనొందుట అదే వారి అంతమైయుండుట దేవునికి ఇష్టం లేదు. దేవుని అభిమతం శ్రమనొందుట కాదు, కాని విశేషంగా ఆయన పరిశుద్ధులు, వారు తమ జీవితములు లోకముపై నేరారోపణ చేయు ప్రజలై యుండాలి, భక్తిపూర్వకమైన వారి ప్రవర్తన నేపథ్యంలో లోకము యొక్క పాపము ఎంత ఘోరమైనదై యున్నదో వారి జీవితములు ప్రదర్శించాలని ఆయన ఆనిస్తున్నాడు. పరిశుద్ధులు ఇలా ప్రవర్తించినప్పుడు, లోకము సహజంగానే వారికి శ్రమ కలుగజేస్తుంది. ఇవ్విధమైన శ్రమానుభవము “దేవుని చిత్తప్రకారమైనదై” యున్నది. ఇట్టి శ్రమ స్వల్పకాలమే సాగుతుంది. విశ్వాసులు ఇటువంటి పరిస్థితుల్లో శ్రమనొందునప్పుడు దేవుడు మహిమపరచబడును.

క్రైస్తవులు దేవుని మహిమ బయలుపరచబడునను ఎదురుచపుతో జీవించారు గనుక, అది సమీపంగా ఉండింది గనుక, వారు, క్రీస్తు వలెనే, **నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకొనగలిగిరి**. “ఆత్మలు” అనే పదమునకు, వాటిని కలిగియుండినవారని సామాన్య అర్థమై యున్నది. “ఆత్మ” “దేహమునకు” విరోధముగా ఏర్పాటుచేయబడలేదు. “అప్పగించుకొనుట” (*paratithēmi*) అను క్రియా పదము, “తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను” (లూకా 23:46) అని యేసు సిలువ మీద ప్రయోగించిన అదే పదమై యున్నది, అయితే యేసు పలికిన పలుకులనే పేతురు తన మనస్సులో ఉంచుకొని ఈ మాటను ఎంపికచేసికొన్నాడని నిశ్చయంగా చెప్పలేము. తన పాఠకులు **సత్ ప్రవర్తన గలవారై**, “తమ ఆత్మలను అప్పగించుకొనుటయే” అపొస్తలుడు ముఖ్యంగా ఆశించిన విషయమై యున్నది.

పాత నిబంధనలో, సృష్టిని సృష్టించినప్పుడు దేవుడు వహించిన పాత్ర అరుదుగా అసాధారణమైన ప్రధానాంశమై యుండింది. క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే దేవుడు "సృష్టికర్త" అని పిలువబడుట కొంత వరకు ఆశ్చర్యజనకరంగానే ఉన్నది. ఈ విశాల విశ్వమంతటిని మరియు సకల మానవులను సృజించినవాడు అవిధేయులకు తీర్పు తీర్చడానికి నిశ్చయంగా సమర్థుడని తన పాఠకులకు గుర్తుచేయుటకు పేతురు ఆయనను సృష్టికర్త యని పిలుచుట సంభావ్యమే. ఆయన "నమ్మకమైన సృష్టికర్త"యై యుండుట, విశ్వాసులకు అభయమునొసగుచున్నది. దేవుడు తన వాగ్దానములలో ఎన్నడైనను తప్పిపోలేదు. "నమ్మకమైన సృష్టికర్త" తన వారిని విమోచించుటకు విఫలుడుకాడు సరికదా, ఆయన నామమును ధరించువారిని అన్యాయంగా హింసించువారికి తీర్పు తీర్చడం గూర్చి కూడ ఆయన మాట తప్పడు.

దేవుని తీర్పు త్వరలో బయలుపరచబడనై యున్నదని పేతురు మరియు తన పాఠకులు నిరీక్షించారు. ఇట్టి నిరీక్షణ క్రొత్త నిబంధన యందంతటను గమనింపబడుతున్న విషయమై యున్నది. ఇట్టి నిరీక్షణ వారి జీవితకాలంలో నెరవేరకుండానే వారు జీవించారు మరియు మరణించారు. ప్రతి యుగంలోని విశ్వాసులు, ఈ యుగంతో పాటు, క్రొత్త నిబంధన కాలంలో వారు తమ సహోదర సహోదరీలను అనుకరించవలసినవారై యున్నట్లయితే, వారు కూడ అదే నిరీక్షణతో జీవించవలసినవారై యుండిరి. దేవుడు పేతురు పాఠకుల జీవిత కాలంలో తీర్పు తీర్చుచుండినట్లు అగుపించలేదు గనుక, ఆయన తన వాగ్దానముల విషయంలో మాట తప్పాడని అది అరుదుగా చెప్పుతుంది. నిరీక్షణ యొక్క గ్రహింపు కాదు, కాని దాని నెరవేర్పే క్రైస్తవ జీవితానికి నడిపించు నక్షత్రమై యున్నది. సహజంగానే. దేవుని సొంత ఏర్పాడు ప్రకారమైన ఒకానొక దినాన, చరిత్ర అంతమవుతుంది. ప్రభువు బయలుపరచబడును. సంబంధిత సమయం ఎప్పుడనేది, దానిని దేవుడే నిర్ధరిస్తాడు. ఆయన ప్రజలందరు ఇట్టి నిరీక్షణతో జీవించుచుండవలెను. శతాబ్దాలు గడిచిపోతున్న కొలది ఇటి నిరీక్షణ ఎల్లప్పుడు తాజాగా ఉండునట్లు సమాళించుకొనడం కష్టతరంగా ఉంటుందని ఎవరైనా వాదించవచ్చు. యేసును వారి జీవితములలో భాగస్వామిగా చేసికొనువారికి, ఆయన నామము నిమిత్తము శ్రమనొందువారికి ఇదొక సమస్యయే కాదు. శ్రమ అనేది ప్రభువు తిరిగి వచ్చునని తెలియజెప్పుచున్న సాక్ష్యమై యున్నది. ప్రభువు తిరిగి వచ్చునను నిరీక్షణ సమస్యయే కాదు. శ్రమ అనేది ప్రభవు తిరిగి వచ్చునని తెలియజెప్పుచున్న సాక్ష్యమై యున్నది. ప్రభువు తిరిగి వచ్చునను నిరీక్షణ కలిగియుండుటకును, ప్రభువు త్వరలో తిరిగి వచ్చునను నిరీక్షణ కలిగియుండుటకును ఎంతో వ్యత్యాసమున్నది. విశ్వాసుల విశ్వసనీయత మరియు పట్టుదల విషయంలో వారిని ఈ రెండవ భాగమే ఉసిగొలుపుచున్నది.

---

సూచనలు

[1]J. Ramsey Michaels చేత చేయబడిన దృఢీకరణమునకు పరస్పరం విరుద్ధంగా, 1:6–9 యొక్క తీవ్రత, 4:12లోని అత్యావశ్యకతతో పోల్చబడినప్పుడు, 4:7–11లో సాపేక్షముగా హానికరము కానిదైయున్న మందలింపు మరియు స్తుతిపై కొంత మేరకే దాని ప్రభావమును చూపుతుంది. 4:12 మొదలగుచుండగా, అర్థాంతరమైన మేల్కొలుపు సంకేతమును గూర్చిన ఉపోద్ఘాతమున్నట్లు కనబడుతుంది. J. Ramsey Michaels, *1 Peter,* Word Biblical Commentary, vol. 49 (Waco, Tex.: Word Books, 1988), 258 చూడుము. [2]Pliny *Letters* 10.96. [3]Edward Gordon

Selwyn. *The First Epistle of St. Peter: The Greek Text, with Introduction, Notes, and Essays,* Thorn apple Commentaries, 2d ed. (London: Macmillan & Co., 1947; reprint, Grand Rapids, Mich.: Baker Book House 1981). 222-24. [4]Michaels, 264-65. [5]Ibid., 267. [6] పేతురు తనదైన ఆహిత్య సంబంధమైన శైలిని అనుకూలించుకొనుచున్నందున అధికారులకు లోబడియుండుట గూర్చిన మందలింపు కొట్టివేయబడజాలదు. ప్రాచీన ప్రపంచంలోని సంజ్ఞా పద్ధతికి సంబంధించిన కుటుంబ సాహిత్య శైలి విషయంలో ఎంతో గొప్ప అనిశ్చయత ఉన్నది, కాని పేతురు తనదైన సాహిత్య శైలిని ప్రయోగించాడని మనము చెప్పుకొన్నప్పటికిని, వారి సామాజిక ప్రపంచంతో తన పాఠకులు క్రైస్తవ సత్ ప్రవర్తనా సంబంధములు కలిగియుండుటకు ప్రయాసపడుచుంగా ఆయన వారిని మందలించడానికి సముచితమైన సంజ్ఞాలను ఎన్నుకున్నాడు. [7]ఉదాహరణముగా, Ignatius *Romans* 3.2; *Magnesians* 4.1; *Ephesians* 11.2. [8]*Didache* 12.4.